

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 10 మే 2026 పేజీలు : 04


# బాబాసాహెబ్ పల్లిలో కలకలం రేపిన కిడ్నాప్

### రిజిస్టర్ చేయించకపోతే... నీ అంతు చూస్తా స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు

**ఓబుళదేవరచెరువు, మే 9, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బాబాసాహెబ్ పల్లి లో శనివారం ఆ గ్రామానికి చెందిన మహబూబ్ బాషా కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి నల్లమడ సిఐ శ్రీనివాసులు, ఎస్సై మల్లికార్జునరెడ్డి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.... తాను మొదట ఇచ్చిన అడ్వాన్స్ తోనే స్థలం రిజిస్టర్ చేయించాలని లేకపోతే మీ అంతు చూస్తానని బెదిరించినట్టుగా బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. కదిరికి చెందిన శాభాజ్ తనను ఇదివరకే పలుమార్లు బెదిరించాడని బాధితుడు పేర్కొన్నాడన్నారు . బాబాసాహెబ్ పల్లి చెందిన మహబూబ్బాషా కదిరి సమీపంలో పొలాన్ని కదిరి చెందిన షాబాద్ కు 30 లక్షలకు మూడేళ్ల క్రితం అమ్మాడని, అందులో 15 లక్షలు అడ్వాన్సు ఇచ్చాడన్నారు. అయితే ఇచ్చిన అడ్వాన్స్ తోనే తమ రిజిస్ట్ చేయించాలని తన ఇంటికి వచ్చి తనను బెదిరించారని అవసరమైతే చంపుతానంటూ హెచ్చరించారని బాధితులు ఫిర్యాదుల పేర్కొన్నట్లు సీఐ తెలిపారు. తమ కుమారుడు వద్ద ఉన్న ఐఫోన్ కూడా లాక్కొని వెళ్లాడని బాధితులు ఫిర్యాదులో పేర్కొనట్లు ఆయన తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## రైతుల ఘోష

# ప్రభుత్వానికి కనిపించడం లేదా..?

- కళ్లముందే పంటలు ఎండుతుంటే రైతుల మనోవేదన దయనీయం
- హంద్రీనీవా ద్వారా వచ్చిన నీరు ఏమయ్యాయి..
- రైతాంగాన్ని ఆదుకోండి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, మే 9 ప్రభాతవార్త**

జిల్లాలో రైతాంగం ఘోశ మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో భూ గర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ఉద్యాన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా సంరక్షించుకున్న చీనీ చెట్లు ఇతరాత్ర ఉద్యాన పంటలు ఎండిపోతుంటే రైతుల వేదన దయనీయంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని 20 మండలాల్లో భూ గర్భ జలాలు తగ్గిపోయాయని, 7 నుంచి 8 మండలాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. అయినప్పటికి జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఎంపిలు ఎమ్మెల్యేలు ఉన్నా ఏ ఒక్కరు రైతుల గురించి పట్టించు కోవడం లేదని ఆయన విమర్శించారు. ఎండిపోతున్న పంటలకు తడులను అందిస్తేనైనా పంటలను కాపాడే పరిస్థితి ఉందని, ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా గతంలో హంద్రీనీవా ద్వారా 20 టీఎంసీల నీరు వచ్చినా అన్ని చెరువులకు నీరందించడం వల్ల భూ గర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఎక్కడా రాలేదన్నారు. అయితే నేడు గొప్పగా 70 టీఎంసీలు..80 టీఎంసీలు.. నీరు తీసుకొచ్చామని చెబుతున్నారని, వచ్చిన నీరు ఎక్కడికి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు. చెరువులకు నీరు అందించి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన సూచించారు. అదే విధంగా రెండేళ్లలో జిల్లాలో 70 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఎన్నికల సమయంలో ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.7లక్షల సాయం అందిస్తామన్న మాట ఏమైందని, ఒక్క రైతుకు కూడా ఇంత వరకు పరిహారం రాలేదన్నారు. అదే విధంగా జూన్ 1 నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా మంత్రులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ కనీసం యాక్షన్ ప్లాన్ కూడా తీసుకోలేదన్నారు. యూరియా కూడా బ్లాక్ మార్కెట్కు తరలుతోందని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండటం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ రంగం నిర్వీర్యం అయిందన్నారు. రైతులు పండించిన ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని వినియోగ దారులకు మాత్రం ధరలు భారంగా మారుతున్నాయని మధ్యలో దళారులు మాత్రమే బాగుపడుతున్నారన్నారు. కూటమి ప్రజా ప్రతినిధులు రైతుల పక్షాన కాకుండా దళారుల పక్షాన నిలబడి కమీషన్లు దండుకుంటున్నారన్నారు. జిల్లా రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రజా ప్రతినిధులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడి అందించడంతోపాటు ఎండిపోతున్న పంటకు రక్షక తడులను అందించి ఆదుకోవాలని ఆయన సూచించారు. విలేకర్ల సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, సాంస్కృతిక విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, విద్యార్థి విభాగం నగరాధ్యక్షులు అవినాష్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

### తుంగభద్ర బోర్డు బిల్లుల్లో పర్సెంటేజీల కోసం

# కాంట్రాక్టర్లకు కొందరు ఎమ్మెల్యేల ఫోన్లు..?

- ఈసడించుకుంటున్న కాంట్రాక్టర్లు - హెచ్ఎల్సి, ఎల్ఎల్సి బిల్లుల్లో భారీగా అవినీతి



**అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం, కర్నూలు జిల్లాలకు సంబంధించి కొందరు ఎమ్మెల్యేలు తుంగభద్ర బోర్డు మంజూరు చేస్తున్న బిల్లుల్లో తమ వాటా ఏంటి..? తమకు కూడా అంతో ఇంతో ఇచ్చుకోవాలని పలువురు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలియవచ్చింది. మాకు ఖర్చులు ఉంటాయి కదా..అక్కడ చేసిన పనులకు సంబంధించి మాకు సంబంధమే కదా..మాకిచ్చి తీరాల్సిందే.. అంటూ కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి తెస్తుండగా..కొందరు ఎమ్మెల్యేలు రిక్వెస్ట్ రూపంలో అడుగుతున్నట్లు తెలియవచ్చింది. తుంగభద్ర బోర్డు పరిధిలో కర్ణాటకలో ఎల్ఎల్సి, హెచ్ఎల్సి కాలువల ఆధునీకరణ పనులకు సంబంధించి గత ఏడాది చేసిన పనులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కాలంలో 275 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో భాగంగా ఏప్రిల్, మే నెలల్లో గత ఏడాది వివిధ ప్యాకేజీల కింద పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేస్తున్నారు. ఈ బిల్లుల మంజూరులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, కోట్లాది రూపాయలు చేతులు మారాయని బలంగా ఆరోపణలు వస్తున్నాయి. బిల్లులు కాంట్రాక్టర్లకు మంజూరులో ఎలాంటి అవినీతి, అక్రమాలకు చోటు లేదని టిబి డ్యాం అధికారులు చెబుతున్నప్పటికీ ఆచరణలో జరిగేది చాలా ఎక్కువగా ఉందని కొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. బిల్లుల మంజూరుకే దాదాపు 8 శాతం నుంచి 10 శాతం వరకు పర్సెంటేజీలు అధికారులకు ఇవ్వాల్సి వస్తోందని, డబ్బులు ఇవ్వకపోతే బిల్లులు మంజూరు చేయని పరిస్థితి నెలకొందని ఆరోపణలు వస్తున్నాయి. బిల్లులు మంజూరు విషయంలోనే కాకుండా ఆఫీసులో పనులు జరిగిన సమయంలో ప్రత్యేకంగా మళ్లీ ఇచ్చుకున్నామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. టిబి డ్యాం నుంచి అనంతపురం జిల్లా సరిహద్దుల్లోకి హెచ్ఎల్సి కాలువ, కర్నూలు జిల్లా సరిహద్దుల్లోకి ఎల్ఎల్సి కాలువ వస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కర్ణాటకలో హెచ్ఎల్సి, ఎల్ఎల్సి ఆధునీకరణ పనులు గత ఏడాది జరిగాయి. తాజాగా ఇందుకు సంబంధించిన బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున తుంగభద్ర బోర్డుకు రిలీజ్ చేయడంతో బోర్డు అధికారులకు, కాంట్రాక్టర్లకు కొందరు నాయకులకు పండగొచ్చినట్లు అయింది. బిల్లులు మంజూరు విషయంలో కోట్లాది రూపాయల బిల్లులను కాంట్రాక్టర్లకు మంజూరు విషయంలో రాయలసీమ జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే చక్రం తిప్పుతున్నట్లు ఇటు కాంట్రాక్టర్లు, అధికారులతో సమన్వయం చేసే చర్యలు తీసుకుంటున్నట్లు, అందులో భాగంగా ఇద్దరు ముఖ్యులకు కూడా బిల్లుల పర్సెంటేజీల్లో వాటాలు ఇవ్వాలని మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఓ ఎమ్మెల్యే చెబుతున్నట్లు కాంట్రాక్టర్లలో చర్చ జరుగుతోంది. పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నుంచి తుంగభద్ర బోర్డుకు బడ్జెట్ నిధులు విడుదల కావడంతో బిల్లుల మంజూరు ప్రక్రియను బోర్డు అధికారులు వేగవంతం చేశారు. కొందరు బోర్డులోని ముఖ్య అధికారులు బిల్లులు మంజూరు విషయంలో భారీగా పర్సెంటేజీలు డిమాండ్ చేస్తుండటంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విధంగా ఇబ్బందులకు గురయ్యే కాంట్రాక్టర్లు రాష్ట్ర ముఖ్యులకు ఫిర్యాదు చేసే పనిలో ఉన్నారు. అదే సమయంలో హెచ్ఎల్సి, ఎల్ఎల్సి ఆధునీకరణ పనులు జరిగినప్పుడు కాంట్రాక్టర్లు సరిగా పనులు చేయక బిల్లులు ఇష్టానుసారంగా పెట్టుకున్నవారు మాత్రం ఇప్పుడు జరుగుతున్న వ్యవహారంపై గట్టిగా స్పందించడం లేదని అభిప్రాయం ఉంది. తుంగభద్ర బోర్డు పరిధిలో ఎన్నో ఏళ్లుగా ఎల్ఎల్సి, హెచ్ఎల్సి పనుల్లో అవినీతి జరిగేదని బిల్లుల మంజూరు సమయంలో అధికారులు పర్సెంటేజీలు రావడం, ఏ ప్రభుత్వం ఉన్నా జరిగేటివే. అయతే ఈ సారి ఏప్రిల్, మే నెలల్లో బిల్లులు మంజూరు విషయంలో అవినీతి ఎక్కువైందని పర్సెంటేజీలు డిమాండ్ చేయడం ఎక్కువగా ఉందని కొందరు కాంట్రాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు. ఒక ఎమ్మెల్యే మొత్తం బిల్లుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తూ బోర్డు అధికారులతోనూ కాంట్రాక్టర్లతోనూ సంప్రదింపులు జరుపుతుండటం హాట్ టాపిక్గా మారింది. తుంగభద్ర బోర్డుకు ఆంధ్ర నుంచి వచ్చే పైస్థాయి అధికారులు, ఇంజినీర్లు పైరవీలతో వస్తుంటారని, అందులో భాగంగా బిల్లుల మంజూరు సమయంలో తనదైన శైలిలో కొందరు బోర్డు అధికారులు బడ్జెట్ వచ్చినప్పుడు దండు కోవడం ఎక్కువైందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని విచారణ జరిపితే ఎన్నో అక్రమాలు బహిర్గతం అవుతాయని కొందరు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## డీఎస్పీ అవతారంతో

# రూ.40 లక్షల బురిడీ ..!

- బాధితుడిపై కి(లేడి) దౌర్జన్యం - వెలుగులోకి నకిలీ డీఎస్పీ భాగోతం - పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన బాధితుడు - అనంతలో ఘరానా మోసం



డీఎస్పీ అవతారమెత్తిన ఎత్తిన సరస్వతి

**అనంతపురం క్రైమ్ మే 9 ప్రభాతవార్త**

***ఇటీవల అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కుదిపేసిన హనీ ట్రాప్ ఉదంతం మరవకముందే మరో నయా ఘరానా మోసం వెలుగు చూసింది. ఆర్థిక మోసాలకు, నేరాలకు అనంతపురం జిల్లా కేరాఫ్ గా మారిందని జిల్లా వాసులు హడలెత్తిపోతున్నారు. ఓ కి (లేడీ) ఏకంగా డీ ఎస్పీ అవతారమెత్తింది. తాను మహిళా పోలీస్ స్టేషన్ లో డిఎస్పీగా పనిచేస్తున్నానంటూ నయా దందాకు తెరలేపింది. పరిచయస్తుడితో రూ.40 లక్షల దాకా అప్పుగా వసూలు చేసింది. తీసుకున్న అప్పు మూడేళ్లుగా తిరిగి చెల్లించకపోవడంతో బాధితుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కట్ చేస్తే...***

కళ్యాణదుర్గం మండలం ముదినాయన పల్లి గ్రామానికి చెందిన సరస్వతి అనే మహిళ అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామానికి చెందిన రంగనాయకులతో పరిచయం ఏర్పడింది. తాను అనంతపురంలోని మహిళా పోలీస్స్టేషన్ లో డిఎస్పీగా డ్యూటీ చేస్తున్నానని నమ్మబలికింది. ఈ నేపథ్యంలో 2023లో రంగనాయకులు వరుసకు సోదరుడైన రామానాయుడును రంగనాయకులు సరస్వతిని పరిచయం చేశాడు. ఈ పరిచయం నేపథ్యంలో సరస్వతి రామానాయుడితో వున్న పరిచయంతో అప్పుగా డబ్బులు అడిగింది. ఇంట్లో తన పిల్లలకు ఆరోగ్యం సరిగా లేనందున ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నానని, అత్యవసరంగా డబ్బులు అవసరమని, తనకు డబ్బులు అప్పుగా ఇవ్వాలని భరోసా కల్పించింది. ఇలా పలు మార్లు కుటుంబ అవసరాల కోసం, వ్యక్తి గత అవసరం నిమిత్తం అప్పు చేసింది. దీంతో రామానాయుడు పలు దఫాల్లో రూ.40 లక్షల దాకా సరస్వతికి అప్పు ఇచ్చాడు. తీసుకున్న అప్పుకు సరిపడా ప్రాంసరీ నోట్లు రాయించుకున్నాడు. అయితే కొంతకాలం గడిచాక తన వద్ద తీసుకున్న అప్పు తీర్చాలని సరస్వతిని కోరాడు. తనకు మంచి ఆస్తుపాసులు ఉన్నాయని, తన తమ్ముడు సాఫ్టేర్ ఉద్యోగం చేస్తున్నాడని అప్పు తీర్చేస్తానని నమ్మబలికింది. ఇలా మూడేళ్లుగా ఇవే మాటలు ప్రతిసారి చెప్పసాగింది. చివరకు అప్పు తీర్చమని గట్టిగా దబాయించడంతో సరస్వతి బాధితునిపై ఎదురుదాడికి దిగింది. తీసుకున్న అప్పు ఇచ్చేది లేదని, నీ చేత ఏమైతే అది చేసుకోపో అంటూ బుకాయించింది. ఎక్కువ మాట్లాడితే నీకు ఇబ్బంది తప్పదని బెదిరించసాగింది. ఇలా పలు దఫాలుగా బాధితుడు రామానాయుడుకు సరస్వతి నుండి బెదిరింపులు రావడంతో తాను మోసపోయానని గ్రహించాడు. అయితే ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వడమే కాకుండా తనపై దౌర్జన్యానికి పాల్పడుతోందని బాధితుడు లబోదిబోమన్నాడు. పలుమార్లు సరస్వతి కి ఫోన్ చేసినా అందుబాటులోకి రావడంలేదని బాధితుడు రామానాయుడు వాపుతున్నాడు. చివరకు చేసేది లేక పోలీసులను ఆశ్రయించాడు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో సరస్వతిపై ఫిర్యాదు చేశాడు. రామానాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్చార్జి సీఐ పుల్లయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న ఇంచార్జి సిఐ పుల్లయ్య

# ధర్మవరంలో అట్టహాసంగా వాల్మీకి విగ్రహావిష్కరణ...!

### వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరం నడుద్దాం - ఎంపీ అంబికా..!
### ఎస్టీ జాబితా కోసం వాల్మీకుల పోరాటంలో తొలిఆడుగు పరిటాల సునీతమ్మదే..!





వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ అంబికా, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం, మే 9,ప్రభాతవార్త**

వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరం నడుద్దామని అనంతపురం ఎం.పి. అంబికా లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో నూతనంగా ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనం తపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ, ధర్మవరం నియోజకవర టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్;జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కుంటిమద్దిరంగయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ప్రజలకు గ్రందాన్ని రచించారన్నారు.హిందువులపవిత్ర గ్రంధమే మాత్రమే కాదని, ప్రతి మనిషని కచ్చితంగా చదివి, ఆచరిం చాల్సిన మార్గాన్ని సూచించిన పుస్తకమన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంట్లో కూడా చర్చించడం జరిగిందన్నారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... వాల్మీకి రచించిన పుస్తకం కుటుంబవిలువు, మనుషుల మద్యసంబంధ బాంధవ్యాలు ఎలా ఉండాలన్నది రామాయణంలో చెప్పారన్నారు. అలాంటి వాల్మీకి విగ్రహాన్ని పట్టణంలో ఒక ముఖ్యమైన కూడలిలో ఏర్పాటుచేయడం అబినందనీయమన్నారు. అందరు కలిసికట్టుగా పనిచేస్తే ఆ కార్యక్రమం ఎలా ఉంటుందని చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణ అన్నారు. బోయలతో తమ కుటుంబానికి ప్రత్యేకమైన అనుబందం ఉందన్నారు. రాజకీయాల్లో కాకుండా గతంలో పరిటాల కుటుంబం చేసిన పోరాటంలోకూడా వాల్మీకులు తోడు ఉన్నారన్నారు. అందుకు వాల్మీకులను ఎస్టీజాబితాలోకి చేర్చాలనే పోరాటం తొలిఆడుగు మంత్రిగా పరిటాల సునీతమ్మ వేశారన్నారు. అసెంబ్లీలో దీనిపై తీర్మానం ప్రవేశపెట్టి ఆ తరువాత పార్లమెంట్ వరకు తీసుకెళ్లారన్నారు. ఇందులో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ నేటికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఆదే విధంగా చిలకం మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి చూపించిన ధర్మమార్గం సమాజానికి అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. ఆయన బారతీయ సంస్కృతి, సాహిత్యానికి సందేశాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతంకాటమయ్య, పణికుమార్, పరిశేసుదాకర్, సంధారాఘవ, భీమనేని ప్రసాద్నాయుడు, జింకా పురుషోత్తం, వాల్మీకిసంఘం నాయకులు సాకేమద్దిలేటి, బొట్టుకిష్ట, చీమలరామాంజి, జింకలరాజన్న.చీమలనాగరాజు, ట్రైలర్ గోపాల్, చీమలసూరి, క్లస్టర్ రామాంజి, సాయి, అంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), మే 9, ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామస్థాయిలో ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలు నందు శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్డబ్ల్యూఎస్ వన్ యాప్ , వాటర్ ట్రాన్స్పోర్టేషన్ రిపోర్టులను ప్రతిరోజూ అప్డేట్ చేస్తూ, గ్రామాల వారీగా నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. నీటి కొరత ఉన్న చోట వెంటనే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పైపులైన్లు, మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. నీటి నమూనాలను పరీక్షించి, క్లోరినేషన్ ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న 271 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి సమస్యల విష యంలో రాజీ పడకుండా, ప్రజలకు కనీసం 55 ఎల్ పి సి డి నీరు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మురళీధర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, ఇంజినీర్లు,సంబంధితశాఖల సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్


డ్రైవర్ల ఉద్యోగ భద్రత, అధికారుల వేధింపులపై ఆందోళనలకు సన్నద్ధం

అంతర్జాతీయ విద్యా శిక్షణలో మెరిసిన జాబిలి

లేపాక్షిలో టీటీడీ కళ్యాణ మండపానికి స్థల పరిశీలన

ఆరోగ్యమే తల్లికి నిజమైన బహుమతి

వైభవంగా ముగిసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు


4 >>

# కార్మికుల సమ్మెతో సత్యసాయి తాగునీటి సరఫర బంద్




పంప్ హౌస్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

**డి.హిరెహాళ్ మే 9 ప్రభాతవార్త**

సత్యసాయి తాగు నీటి సరఫరా సిబ్బంది సమ్మెబాట పట్టి వాటర్ సప్లై పంప్ హౌస్ ల వద్ద నిరసన కార్యక్ర మాలు చేపట్టతుండ డంతో పలు గ్రామాల ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వైకాపా మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం డి. హిరెహాళ్ మండలం తన స్వగ్రామం గొడిశెలపల్లి గ్రామం నుండి ఆయన చరవాణి ద్వారా ప్రభాతవార్త తో మాట్లాడుతూ సత్యసాయి తాగునీటి సరఫరా సిబ్బంది సమ్మెతో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చెప్పారు. సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు నెలలుగ గౌరవ వేతనం చెల్లించకపోవడంతో కార్మికుల సమ్మెలో వెళ్లారని ప్రభుత్వ వెంటనే వారికి గౌరవ వేతనం చెల్లించి సమస్యను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని గొడిసెలపల్లి సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు నాగేందరరెడ్డి, గోవిందు తదితరులు మాట్లాడుతూ సత్య సాయి తాగునీటి పథకమును జిల్లా పరిషత్ లో విలీనం చేయవద్దని, ప్రభు త్వం బడ్జెట్ కేటాయించి గౌరవ వేతనం చెల్లించాలని సత్యసాయి తాగునీటి పథకం జేపీసీ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగ నిరసన తెలుపుతున్నట్టు వారు తెలిపారు. శనివారం మండల పరిధిలోని గొడిశెలపల్లి సత్యసాయి తాగునీటి పథకం పంప్ హౌస్ వద్ద కార్మికుల కాపలా ఉంటూ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు కార్మికులు చెప్పారు. గొడిశెలపల్లి సత్యసాయి తాగునీటి పథకం ట్యాంక్ నుండి ఇటుడి. హిరెహాళ్, అటు రాయదుర్గం మండలాల పరిధిలోని 12గ్రామాలు గొడిశెలపల్లి, దొడగట్ట, ఎస్ఆర్కోట, ఎం హనుమాపురం, మురడి,చదం,కళ్యం,, గ్రామదట్ల తదితర గ్రామాలకు తాగునీరు సరఫర చేస్తూ ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. ప్రభుత్వంపెద్దలు తక్షణం సమస్య పరిష్కారంకు చర్యలు చేపట్టి కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుకు, సమస్య పరిష్కారంకు జిల్లా కలెక్టర్కు తగిన సూచనలు చేయాలని వారు కోరారు. గత ఐదు నెలలుగ పెండింగ్ లో ఉన్న గౌరవవేతనం తక్షణం చెల్లించాలని కార్మికులు గత ఐదు రోజులుగ సమ్మె చేస్తూ ఒక్కో రోజు ఒక్కో తాగునీటి సరఫరా పంప్ హౌస్ల దగ్గర వద్ద నిరసన కార్యక్రమం తెలియజేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వైసీపీ నేత ఉమామహేశ్వర నాయుడు

**కళ్యాణదుర్గం, మే 9, ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన చల్లా రత్నమ్మ ఆహ్వానం మేరకు వారి కుమార్తె ప్రమీల – శ్రీకాంత్‌ల వివాహ మహోత్సవానికి వైసీపీ నేత, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర నాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ వివాహ వేడుకలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, రవి తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**బ్రహ్మసముద్రం మే 9 ప్రభాతవార్త**



వ్యవసాయ అధికారి గోపాల్

మండలం మండలంలో రాయితీపై రైతులకు ట్రాక్టర్, వ్యవసాయ యంత్ర పరికరాలను అందచేసేందుకు ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం అందుబాటులోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారి గోపాల్ తెలియ చేశారు. ఎస్సీ ఎస్టీ సన్న కారు రైతులు, మహిళలకు యంత్రాల యూనిట్ ధరలో 50 శాతం చొప్పున ఓసీ, బిసి ఇతర రైతులకు 40 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు 40 హెచ్ పి వరకు సామర్థం గల ట్రాక్టర్, మినీ ట్రాక్టర్ రాయితీపై అంద చేస్తామన్నారు. విత్తనం నాటే యంత్రాలు విత్తనంతో పాటు ఎరువును వేసే యంత్రాలు కోత నూర్పిడి యంత్రాలు పంటకోత తర్వాత వాడే యంత్రాలు ఎండు గడ్డి మేత సామాగ్రిని భద్రపరిచే యంత్రాలను లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వీటన్నిటిని జిల్లా సంయుక్త కలెక్టరు ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తర్వాత లబ్ధిదారుల జాబితా విడుదలవుతుంది ఎంపికైన వారి మొబైల్ ఫోన్లకు ప్రొసీడింగ్ మెసేజ్ లువస్తాయి. ప్రొసీడింగ్లు ఇచ్చిన 15 రోజుల లోపల రైతులు తమ వాటాను డీలర్లకు చెల్లించాలి, ఆర్డర్ ఇందాక 15 రోజుల లోపల రైతులకు యంత్రాన్ని అందిస్తారన్నారు. రాయితీపై యంత్ర పరికరాలకు రైతు సేవ కేంద్రాలలో ఆన్లైన్లో మే 5 నుండి 19 వరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం దగ్గర రిజిస్టర్ చేసుకున్న డీలర్ వద్ద పరికరాన్ని కొనుక్కోవచ్చు. మే 23 నుండి 25 వరకు లాటరీ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి మంజూరు పత్రం ఇస్తారన్నారు. లబ్ధిదారులు 26 నుండి జూన్ 9 లోగా తమ వాటా సొమ్ము డీలర్ కు చెల్లించాలి మే 26 నుండి జూన్ 28 వరకు యంత్రాలు సరఫరా చేస్తారు జూన్ 30 నుండి డీలర్ ఖాతాలోకి సబ్సిడీ విడుదల అవుతుంది. 202425 సంవత్సరంలో రాయితీ పొందిన వారు అనర్హులు, కుటుంబంలో ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. నార్పల మండలానికి మొత్తం 50 అన్ని రకాల వ్యవసాయ పనిముట్లు, 19.02 లక్షలు రాయితీ కేటాయించారని మండల వ్యవసాయఅధికారి గోపాల్ తెలిపారు.

# స్విమ్మింగ్ పూల్‌లో బాలుడు మృతి



మృతిచెందిన బాలుడు

**పావగడ, మే 9 ప్రభాతవార్త**

పావగడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరమ్మనహళ్ళి గేట్ సమీపంలో ఉన్న స్విమ్మింగ్ పూల్లో శనివారం మధ్యాహ్నం ఈతకు వెళ్లి తాహీర్(13) అనే బాలుడు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. శవాన్ని పోస్టార్టంకు తరలించి మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడు ప్రతాప్ రెడ్డి

## హనుమాపురం గ్రామ ప్రజలు



మాట్లాడుతున్న హనుమాపురం గ్రామస్తులు

**కనేకల్లు మే 09 ప్రభాతవార్త**

బుధవారం కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నాయకుడిగా చెప్పుకునే గాని ప్రతాప రెడ్డి హను మాపురం గ్రామం లో మట్టిని దోపిడీ చేస్తున్నామని తప్పుడు ఆరోపణలు చేశాడు. అతను మా గ్రామానికి రాకుండా వాస్తవాలు తెలుసుకోకుండా బాధ్యత మరిచి నిందలు వేశాడు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని తప్పుడు ఆరోపణ చేయడం సామాజిసం కాదని హనుమాపురం గ్రామ ప్రజలు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ గతంలో జగన్ పార్టీలో పనిచేసినట్లు తెలిసింది. వైసీపీ హయాంలో రాయదుర్గం నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఇసుక, మట్టిని ఆపార్టీ నాయకులు దోచుకున్నారు. కోట్లు సంపాదించుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినాక ఉచిత ఇసుక పద్ధతిని అమలు చేస్తున్నారు. మట్టిని ఎండాకాలంలో రైతులు పొలాలకు తోలుకోవడం మా పెద్దల కాలం నుండి వస్తున్నది. ప్రతాప రెడ్డి అనే వ్యక్తి నిజాలు గ్రహించకుండా ఇష్టం వచ్చినట్లు రైతులపై అబాండాలు వేస్తున్నాడు. మన రాష్ట్రం లో అన్ని జిల్లాల్లో వేసవి కాలంలో ఆయా గ్రామాల రైతులు, చుట్టు పక్కల గ్రామాల వారు, వారికి దగ్గరలోని ప్రాంతాల్లోని చెరువులు కుంటలు లలో వారివారి పొలాలకు చెరువు కుంటల్లోని మట్టిని తోలుకుంటారు. దానివలన రైతులు పంటలు పెట్టినపుడు మంచి దిగుబడి వచ్చి రైతు పరిపుష్టం అవుతాడు. తద్వారా తన కుటుంబం బాగుపడుతుంది. అలాగే చెరువులో పూడిక మట్టిని తీయడం ద్వారా చెరువు లో నీటి నిల్వ సామర్థం పెరిగి ఆయకట్టు విస్తీర్ణం పెరుగుతుందిఅన్నారు . అలాగే నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగి వర్షాలు లేనపుడు కూడా రైతులు బోర్లు వేసుకొని పంటలు పండించవచ్చు. ఈ విధంగా చెరువులు కుంటలో మట్టి రైతులు తవ్వి తీసుకోవడం వల్ల ఎవరికి కూడా నష్టం లేదు. ప్రతిదీ అధికార పార్టీ మీద దుమ్మెత్తి పోయడం ప్రతాపరెడ్డి అలవాటు చేసుకున్నాడు. పొలం పక్కనే ఉన్న మా చెరువులో మట్టి వ్యవసాయం కోసం తీసుకోవడం కోసం పర్మిషన్ తీసుకొనక పోయి వుండవచ్చు కానీ అది పెద్ద క్రిమినల్ నేరము కాదు. ఈ ప్రతాపరెడ్డి ఇంకా రెడ్డి రాజ్యం కొనసాగించాలని అనుకుంటున్నాడు, కానీ ఇపుడు నడుస్తున్నది ప్రజా ప్రభుత్వం అని అతనికి తెలియదు. గ్రామములో విచారించుకో, పార్టీల పరంగా కాకుండా చాలా మంది ప్రజలు తమ తమ పొలాలకు రాబోయే సీజన్ కోసం నేల తల్లిని ఒంద్రు మట్టి తో చేసి నుండి రాబడి కోసం చేస్ ఈ ప్రయత్నం తప్పు అంటారా? మీ కుట రాజకీయాల కోసం రైతులను ఉపయోగించుకుంటారా? ఇలాంటి వారిని ఊరికే వదిలేసి ఇంకా మరిన్ని తప్పుడు ప్రచారాలు చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తారు. గ్రామాలో ప్రజల మధ్య రైతుల మధ్య చిచ్చు పెట్టి కుట్రలకు పాల్పడుతున్న సదరు గౌని ప్రతాపరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీరునిని ప్రజలను ముఖ్యంగా రైతులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాము.

# వైభవంగా ముగిసిన పెద్దిరెడ్డిపల్లి ముత్యాలమ్మ జాతర

## కర్ణాటక సరిహద్దు గ్రామం నుంచి అమ్మవారిని తీసుకొచ్చి ఉత్సవం



గ్రామ దేవతల ఊరేగింపు లో గ్రామస్థులు

**పరిగి మే 9(ప్రభాత వార్త):**

సత్యసాయి జిల్లా పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లిలో వారం రోజులుగా జరిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ జాతర మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. సరిహద్దు సంప్రదాయం గ్రామ ఆన వాయితి ప్రకారం, ఈ జాతరకు కర్ణాటక సరిహద్దులోని కసినాయకనహళ్లి గ్రామంలో కొలువైన అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అదే సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ ఏడాది కూడా విగ్రహాలను పెద్దిరెడ్డిపల్లికి తీసుకొచ్చారు. మంగళవారం గ్రామోత్సవం గత మంగళవారం గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు. భక్తులు భక్తి ప్రపత్తులతో పూజల్లో పాల్గొన్నారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామం కళకళలాడింది. కాలినడకన సాగనంపు శనివారం ఉదయం దేవతల విగ్రహాలను తిరిగి వారి స్వగ్రామమైన కసినాయకనహళ్లికి కాలినడకన ఊరేగింపుగా తీసుకెళ్లి వదిలి రావడంతో జాతర మహోత్సవం ముగిసింది. మహిళలు బోనాలతో, యువకులు డప్పు వాయిద్యాలతో అమ్మవారికి ఘనంగా వీడ్కోలు పలికారు. సరిహద్దు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ఐదవ రోజు కొనసాగిన కార్మికుల నిరవధిక సమ్మె..

## సమ్మె శిబిరం నుంచి నెహ్రూ సర్కిల్ వరకు కార్మికులు ర్యాలీ, మానవహారం ఏర్పాటు



నెహ్రూ సర్కిల్ నందు మానవహారంతో ఏర్పాటైన కార్మికులు

**కొత్తచెరువు మే 9 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న సత్యసాయి మంచినీటి సరఫరా కార్మికుల జేపీసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ఐదవ రోజు కొనసాగడం జరిగింది జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు సత్యసాయి పంప్ హౌస్ నుండి నెహ్రూ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. సమ్మె శిబిరంలో అరుణోదయ కళాకారులు ఆటపాటలతో ధ్నూ.. ధ్నా చేశారు కార్మికులకు ఐదు నెలల పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రాజెక్ట్ నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికుల సమస్యల పలుమార్లు ప్రభుత్వం దృష్టికి విన్న వించినప్పటికీ ఎలాంటి పరిష్కారం చేయకపోవడంతో కార్మికుల సమ్మె బాట పట్టడం జరిగిందన్నారు సమ్మెకు ఐ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి పి సురేష్ , దావీద్ సిఐటియు జిల్లా నాయకులు గంగాధర్ ముత్యాలు సిపిఐ నాయకులు ఆదినారాయణ రైతు సంఘం నాయకులు హరి మధుసూదన్ ఉపేంద్ర రాము కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మడిచేడు, గంగరాయుడు స్వాముల మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం

-ఊరేగింపులో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి -నేడు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగనున్న పొంజుపూజ, అరికే బండారు కార్యక్రమాలు



మడిచేడు, గంగరాయుడు స్వాముల ఊరేగింపు దృశ్యం



కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ పట్టణంలో 5వ వార్డులోని జోగప్ప కట్ట వీధిలోని ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ బహుళ సప్తమి శనివారం మడిచేడు, గంగరాయుడు స్వాముల మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 8వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఆలుమత కుల గురువు కె.జె.రేవణ్ణ సిద్ధేశ్వరస్వామి ఆధ్వర్యంలో ఉదయం స్థానిక గవిమఠం బావిలో గంగపూజ, పూజార్ల పట్టం, అభిషేకం నిర్వహించారు. అనంతరం మఠం నుండి కళశములతో బీరప్ప డోళ్ళ వాయిద్యాలతో గురువులయ్య, గణాచార్యులతో భారీ ఊరేగింపు నిర్వహించారు. మధ్యాన్నం లింగాల పూజ, నల్లకంబడి పూజలు, సాయంత్రం పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. 10వ తేదీన ఆదివారం ఉదయం పొంజుపూజ, అరికే బండారు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఉదయం స్వాముల ఊరేగింపులో డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి వేరు వేరుగా హాజరై స్వాములను దర్శించుకున్నారు.

# కడుపునొప్పి తాళలేక ఊరి వేసుకొని బాలిక ఆత్మహత్య

- పాల్తూరులో గ్రామంలో అలుముకున్న విషాదం



ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన యువతి పవిత్ర

**ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త**

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో శనివారం పవిత్ర (17)




బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

అనే బాలిక ఇంట్లో ఫ్యాన్‌కు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుం ది. పాల్తూరు పోలీసు ల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...గ్రామానికి చెందిన డిష్ వెంకటే ష్, జయలక్ష్మి దంప తుల కుమార్తె అయిన పవిత్ర దాదాపు మూడేళ్లగా కడుపు నొప్పితో బాధపడు తోందని ఈ క్రమంలోనే నొప్పి అధికం కావడంతో తాళలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుందన్నారు. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. పోలీసులు బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆత్మహత్య చేసుకున్న బాలికకు ఇద్దరు సోదరులు సురేష్, జయకృష్ణ ఉన్నారు. విషయం తెలియగానే డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి, ఉరవకొండ ఎంపీపీ ఎం.నరసింహులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి డిష్ వెంకటేష్‌ను పరామర్శించారు. వైసీపీ నాయకులు ఎం.అశోక్‌కుమార్, డిష్ సురేష్, నాగప్ప తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఉద్యానవన పంటలను సందర్శించినఉద్యాన అధికారి

**అమరాపురం మే 9 ప్రభాతవార్త**



తోటను పరిశీలిస్తున్నఅధికారి దృశ్యం

అమరాపురం మండల పరిధిలోని గుణేపల్లి గ్రామంలో ఉద్యాన పంటలను ఉద్యానవన శాఖ అధికారి మహేష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి తోటల పరిస్థితిని పరిశీలించినారు. వేసవికాలంలో నీటి కొరత సమయంలో తోటలను ఎలా సంరక్షించుకోవాలో పలు సూచనలు,సలహాలను రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా బిందు తుంపర సేద్యం ద్వారా నీటిని ఎలా పొదుపుగా వినియోగించడం, మల్చింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించడంతోపాటు దెబ్బతిన్న మొక్కలకు ప్రత్యేక సంరక్షణ చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అధికారులు రైతులతో సమావేశమై బోర్ల నీటిని నియంత్రిత పద్ధతిలో వినియోగించాలని సూచించారు. తోటలు పూర్తిగా దెబ్బతినకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. భూగర్భ జలాలను సంరక్షించే విధానాలు మరియు అవసరమైన సాంకేతిక సహాయాన్ని కూడా అందించారు. భూగర్భ జలమట్టం పడిపోవడం ద్వారా రైతుల బోర్లలో నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రైతులు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-వాల్ పోస్టర్ల విడుదలలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి



వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త**

ఈనెల 11,12,13తేదీల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభలకు పెద్దఎత్తున వ్యవసాయ కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శనివారం స్థానిక నాయకులతో కలిసి మహాసభల వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ గత మూడుసంవత్సరాల కాలంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు, స్థానిక సమస్యలపై మహాసభల్లో చర్చించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఇళ్లు లేని వ్యవసాయ కార్మికులకు 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ ఊసే లేదని వాపోయారు. వ్యవసాయ కార్మికులకు వరంలా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వీబీ జీరామ్ జీ పేరుగా మార్చి హక్కును పథకంగా మారే ్చసి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, నాయకులు శ్రీనివాసులు, శశివర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

- ఆలయం ప్రత్యేక పూజలు, సన్మానించిన ఛైర్మెన్, ఈవో



లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొంటున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

**ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త**

మండల పరిధిలో ని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబి ళంలో కొలువైన లక్ష్మినరసింహస్వామి ను శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



ఆలయ ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఈవో సాకే రమేష్‌బాబుతో కొనకొండ్ల రాజేష్ తదితరులు

దర్శించుకున్నారు. ఆయన ఆలయానికి చేరుకోగానే అర్చకు లు, ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో లక్ష్మి నరసింహ స్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించి కొనకొండ్ల రాజేష్‌ను ఆలయ ఈవో సాకే రమేష్ బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ శ్రీవారి బ్రహోత్మవాలు నిర్వహణ తదితరులు అంశాలపై ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 5వ రోజుకు చేరిన సత్యసాయి త్రాగునీటి కార్మికుల సమ్మె

## కార్మికులకు మద్దతుగా పలు పార్టీ నాయకులు




తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికులు

**కళ్యాణదుర్గం, మే 9, ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వేతన బకాయిల ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికుల జేపీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె శనివారానికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఎం పార్టీ, సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలుపుతూ కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు స్పందించి, బకాయి వేతనాల చెల్లింపుపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

03ATP09_03ATP09.qxd 09-05-2026 PM 11:04 Page 1



## విశ్వబ్రాహ్మణ సంఘం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన తుపాకుల శంకరయ్య



విశ్వ బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొర్లపల్లి రంగాచారిని సన్మానిస్తున్న తుపాకుల శంకరయ్య.

**అనంతపురం రూరల్, మే 09 ప్రభాతవార్త**

అనంత నగరంలోని బంగారు వీధిలో గల బంగారు యల్లమ్మ నవమి వార్షికోత్సవము మహోత్సవ వేడుకలు స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు ప్రజలు నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కుర్లపల్లి రంగాచారి, సంఘం నాయకులు హాజరు కావడంతో. విశ్వ బ్రాహ్మణ సంఘం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కుర్లపల్లి రంగాచారిని రాప్తాడు నియోజకవర్గ బెస్త సేవ సంఘం ప్రధాన కార్యదర్శి, అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడైన తుపాకుల శంకరయ్య శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నేత బాలాజీ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానం




విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 9 ప్రభాతవార్త**

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.. పిల్లలకు ఒత్తిడి లేని మానవతా విలువలతో కూడిన చదువు నేర్పించడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు. అలాగే మా విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి పోటీలలో పాల్గొనే ఆత్మవిశ్వాసం ఇచ్చి ప్రోత్సహిస్తాము అని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ పిల్లలకు ఒత్తిడి లేని చదువుతో పాటుగా సామాజికా జ్ఞానాన్ని అందించిన సాయి విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందానికి అభినందనలతో పాటు ధన్యవాదాలు కూడా తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు మొదటి గురువులు కాబట్టి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా సాయి విజ్ఞాన్ యాజమాన్యం వారు ఘనంగా సన్మానించడం జరిగింది.

## జిల్లాకు చేరిన కాంప్లెక్స్ ఎరువులు యూరియా



జిల్లాకు చేరిన ఎరువులను పరిశీలిస్తున్న ఇంచార్జ్ ఏ డి ఏ వెంకట్ కుమార్

**అనంతపురం రూరల్, మే 09 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ప్రసన్నాయపల్లి రాకే పాయింట్ కు పి పీ ఎల్ కంపెనీకి సంబంధించిన 627 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులు రావడంతో వాటిని ఇంచార్జి సహాయ వ్యవసాయసంచాలకులు , అనంతపురం ఏ .వెంకట్ కుమార్ పరిశీలించారు. జిల్లాకు కేటాయించిన 627 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్ ఎరువులలో 415 మెట్రిక్ టన్నులు యూరియా 200. 025 మెట్రిక్ టన్నులు, మార్కెఫెడ్ కు 214.975 మెట్రిక్ టన్నులు జిల్లా లోని వివిధ ప్రైవేట్ డీలర్స్ కు , 253 మెట్రిక్ టన్నులు 20-20-0-13 మరియు 74 మెట్రిక్ టన్నులు ఎం ఓ పి ఎరువులు జిల్లా నందు గల వివిధ ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రంగనాథునికి విశేషపూజలు

**తాడిపత్రిఅర్బన్, మే 9 ప్రభాతవార్త**



తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. వైశాఖమాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు వెంకట్రావు, కిరణ్‌స్వామిలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయస్వామి, షిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా భవాని అమ్మవారి ఊరేగింపు

**గాండ్లపెంట, మే 9, ప్రభాతవార్త**

మండలంలోని గాండ్లపెంటలో శ్రీ గంగాభవాని అమ్మవారి జాతర అదేవిధంగా సాదులవాండ్లపల్లిలో భోగాదమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ఉదయం అమ్మవారికి అభిషేకం,కుంకుమార్చన వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, ధూప,దీప నైవేద్యాలను భక్తులు సమర్పించారు. సాయంకాలం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు అలాగే కోలాటం,చెక్కభజన, కీలుగుర్రాలు, సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వేషాధారణ భక్తులను ఆకట్టుకుంది. భోగాలమ్మ ఆలయం వద్ద శివయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాండ్లపెంట గంగాభవాని ఆలయం వద్ద శనివారం మధ్యాహ్నం నుండి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మెడికల్ స్టోర్ కొండారెడ్డి, పోరెడ్డి వసంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం ఉదయం తెల్లవారుజామున అమ్మవారికి జ్యోతులు భోనాలను భక్తులు సమర్పిస్తారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి




**పెద్దవడుగూరు, మే 9 ప్రభాతవార్త**

మహిళలు, చిన్నారుల భద్రతపై శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి, అనంతపురం మహిళా పిసి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్, గంజాయి నియంత్రణ, సైబర్ క్రైమ్, తదితర వాటిపై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాల వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. అలాగే, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నెంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి కూడా వారు తెలియజేశారు. అనంతరం ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి మాట్లాడుతూ మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందన్నారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు అందరూ బాధ్యత వహించాలన్నారు. మహిళలు ప్రయాణాల్లో లేదా కొత్త ప్రదేశాల్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేధింపులు లేదా అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పోక్సో, తదితర చట్టాలు మరియు ఆస్తి హక్కుల వంటి చట్టపరమైన అంశాలపై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదన్నారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిధిలోని పోలీస్ స్టేషన్‌కి లేదా 112కి సమాచారం అందించాలని, తక్షణ సహాయం చేయడానికి పోలీస్ శాఖ ముందుంటుందన్నారు. అనంతరం హాజరైన మహిళలకు పోలీసులు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య, పెద్దవడుగూరు ఎస్ఐ ఆంజనేయులు, పెద్దపప్పూరు ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి, వెలుగు ఏపిఎం వెంకటరామిరెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 5వ ఏపి కప్ తైక్వాండోలో మెరిసిన తాడిపత్రి క్రీడాకారులు



పతకాలు చూపుతున్న క్రీడాకారులు

**తాడిపత్రిటౌన్, మే 9 ప్రభాతవార్త**

విజయనగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన 5వ ఏపి కప్ స్టేట్ తైక్వాండోలో తాడిపత్రి క్రీడాకారులు తమ సత్తా చాటారు. ఇందులో 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో తాడిపత్రికి చెందిన అయాన్ తైక్వాండో అకాడమి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అయాన్ యూసుఫ్‌జై, సాయినరసింహారెడ్డి సిల్వర్ మెడల్స్ సాధించగా, శరణ్య, చైతన్య, నవనీత్, నిహారిక, వైష్ణవి, రామ్‌నాథ్, గౌతమ్ కుమార్‌రెడ్డి బ్రాంజ్ మెడల్స్ సాధించి తాడిపత్రికి కీర్తి తెచ్చారు. అనంతపురం జిల్లాకు చెందిన గృహిణి, తైక్వాండో కోచ్ రెష్మా బ్లాక్ బెల్ట్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. కుటుంబ బాధ్యతలతో పాటు క్రమశిక్షణ, పట్టుదలతో ఈ ఘనత సాధించడం మహిళలకు ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు అచ్చంనాయుడు, కార్యదర్శి వేణుగోపాల్‌రావు, కోశాధికారి నాయబ్‌రసూల్ అభినందించారు. స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి ఎం. సాయిబాబా మాట్లాడుతూ విద్యార్థులు, కోచ్‌ల విజయాలు జిల్లా తైక్వాండో అభివృద్ధికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరింత మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## రెమిడీయల్ క్లాసుల కొరకు స్పష్టమైన రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వాలి

**అనంతపురం న్యూటౌన్, మే 9 ప్రభాతవార్త**

10వ తరగతి ఫెయిల్యూర్ విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల కొరకు స్పష్టమైన రాతపూర్వక ఉత్తర్వులు ఇవ్వాలని యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్యలు కోరారు. 10లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం ఉపాధ్యాయులను ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లాల్సిందిగా వాట్సప్ మెసేజ్‌ల ద్వారా, ఆన్లైన్ సమావేశాల ద్వారా ప్రధానోపాధ్యాయుల ద్వారా ఉపాధ్యాయులను రాష్ట్ర, జిల్లా అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. అయితే ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన వారని, ఉపాధ్యాయులను ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి పాఠ్యాంశాలు బోధించవలసినదిగా ఉత్తర్వులు ప్రొసీడింగ్స్ రూపంలో ఇవ్వాలని అలాగే పాఠశాలలు సబ్జెక్టులో ఇద్దరు లేదా ముగ్గురు ఉన్న పిల్లలను దగ్గర ఉన్న వేరే పాఠశాలకు మ్యాపింగ్ చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి, పై అధికారులు ఈ మేరకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏ విధమైన ఉత్తర్వులు ఇవ్వకుండా మౌఖిక ఆదేశాల ద్వారా ఉపాధ్యాయులు చేత వేసవి సెలవులలో క్లాసులు నిర్వహణ పేరుతో పనులు చేయించడం సమంజసం కాదని భావిస్తున్నామని, ఉత్తర్వులు లేకుండా రెమిడీయల్ క్లాసులు నిర్వహించమని మౌఖిక ఆదేశాలు ఇవ్వటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప ప్రధాన కార్య దర్శి ఈశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే విద్యాశాఖ అధికారి విడుదల చేసిన ఉపాధ్యాయుల ప్రమోషన్ సీనియారిటీ లిస్టలలో చాలా తప్పులు ఉన్నాయని వాటిని వెంటనే సరిదిద్ది మళ్లీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**శింగనమల, మే 9 ప్రభాతవార్త**



మండల పరిధిలోని శివపురం గ్రామానికి చెందిన వడ్డే దాసన్న మనవడు వడ్డే సాయికుమార్(25) శనివారం జిల్లా కేంద్రంలోని గుత్తి రోడ్డు డీ మార్ట్ వద్ద ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీ కొన్న సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మృతుడు సాయికుమార్, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించారని, తాత, అవ్వల వద్దే పెరిగాడు. సోమలదొడ్డి వద్దగల హెచ్‌పి గ్యాస్ గోడౌన్‌లో ఉద్యోగం చేస్తుండేవాడని తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్

## బిడ్డతో పాటు మహిళ కనబడకుండా పోవడంపై కేసు నమోదు

**ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త**



లక్ష్మి

ఉరవకొండ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీకు చెందిన 26 సంవత్సరాల వయసు గల వంశరాజుల లక్ష్మీ (దివంగత మల్లికార్జున భార్య) కనబడకుండా పోవడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉరవకొండ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ బి.మహానంది శనివారం రాత్రి తెలిపారు. లక్ష్మి తన రెండేళ్ల వయసుగల కుమార్తె ఆద్యతో పాటు ఈనెల 4వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని సదరు మహిళ అత్త వి.లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. ఈమె ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఉరవకొండ పోలీసులు సీఐ మొబైల్ నెంబర్ 9490108514, ఎస్ఐ మొబైల్ నంబర్ 9440740876కు సమాచారం అందించాలని సిఐ కోరారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత..

**-అవగాహన ర్యాలీలు : ఎస్సై గౌతమి**




అవగాహన ర్యాలీలో పాల్గొన్న మహిళలు విద్యార్థులు, అధికారులు

**కదిరి, మే 9 ప్రభాతవార్త**

మహిళల భద్రత మనందరి బాధ్యత రూరల్ ఎంపీడీవో పోలప్ప, ఎస్సై గౌతమి పేర్కొన్నారు. శనివారం మహిళల భద్రతపై కుమ్మరవాండ్లపల్లి లోని పెట్రోల్ బంక్ నుంచి స్పేస్ జూనియర్ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పేస్ జూనియర్ కళాశాల ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పోలప్ప, ఎస్సై గౌతమి మాట్లాడుతూ.. మహిళలకు, బాలికలు, చిన్నారులు కానీ ఎటువంటి ఆపద వచ్చిన వెంటనే 112 నెంబర్ కి కానీ లేదా స్థానికంగా ఉన్న పోలీసు అధికారుల నెంబర్లకు కానీ ఫోన్ చేయాలని సూచించారు. మహిళల భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫోక్సో చట్టం, బాల్య వివాహల వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా ఎస్సై గౌతమి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కోసం ఉచిత ఎక్స్‌రే



ఎక్స్‌రే తీస్తున్న దృశ్యం

**యాడికి, మే 9 ప్రభాతవార్త**

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో కార క్రమంలో భాగంగా శనివారం మండలంలోని కమలపాడు గ్రామంలో డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయిసుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలోలో టీబీ వ్యాధి గ్రాస్తులను గుర్తుంచడానికి, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు తెలుసుకోవడం కొరకు 14 సంవత్సరాలు దాటిన వారికి ఉచితంగా ఎక్స్ రే తీశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాంప్రసాద్‌గౌడ్, సునీల్, నాగరాజు, జీనత్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన పలువురు నేతలు



వివాహానికి హాజరైన నేతలు

**తాడిపత్రిటౌన్, మే 9 ప్రభాతవార్త**

తాడిపత్రి సమీపంలోని నేలబెలుంలో ఉన్న శివాలయంలో శనివారం జరిగిన కనకాద్రిపల్లి గ్రామానికి చెందిన రామాంజినేయులు, సువర్ణ దంపతుల కుమార్తె అంకిత లక్ష్మి, సాయిరాంల వివాహానికి పలువురు నేతలు హాజరయ్యారు. ఈ వివాహ కార్యక్రమానికి వైసీపీ మాజీ సమన్వయకర్త వీఆర్ రామిరెడ్డి, వీఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభా కాంక్షలు తెలిపారు. వారి వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, మే 9 ప్రభాతవార్త**

పుట్లూరు మండలం గాండ్లపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్ 3 పనులతో పాటు మస్టర్‌లో కూలీల హాజరును శనివారం డ్వామా పిడి సలీంబాషా పరిశీలించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ పాకెట్లు అందచేశారు. కూలీలు ఉదయం 6 గంటలకు పనులకు హాజరై మొదటి ఫోటో తీసుకొని 2వ ఫోటో 4 గంటలు దాటినా తరువాత 10 గంటలకు 2వ ఫోటో ఖచ్చితంగా తీసుకోవాలని సిబ్బందికి కూలీలకు ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తులసిప్రసాద్, సాంకేతిక సహాయకులు శంకర్, కూలీలు పాల్గొన్నారు.

## హారిక విజయంపై అభినందనలు తెలిపిన ఎపిఎస్ఈఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



ఉత్తమ మార్కులు సాధించిన హారికను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 9 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు హైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని హారిక పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 592 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ స్వయంగా గార్లదిన్నె మండలం, ముంటిమడుగు గ్రామానికి చెందిన హారిక ఇంటికి వెళ్లి ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారంతో హారిక ఈ విజయాన్ని సాధించిందని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హారికకు నగదు బహుమతి అందజేసి ఆమె ప్రతిభను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని నల్లపల్లి విజయ్ భాస్కర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్దే హాల్ ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషయ్య, ఎపిఎస్ఇఎ నాయకులు జోషి కుమార్, టీడీపీ మైనార్టీ నాయకులు ఎస్ఎం బాషా, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు యల్లమ్మ నవమి మహోత్సవ వేడుకలు.

**- యల్లమ్మ నవమి మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బాలాజీ కుటుంబం.**





బంగారు యల్లమ్మ నవమి మహోత్సవం సందర్భంగా అన్నదానం చేస్తున్న బాలాజీ కుటుంబ సభ్యులు.

**అనంతపురం రూరల్, మే 09 ప్రభాతవార్త**

నగరంలోని బంగారు వీధిలో గల బంగారు యల్లమ్మ నవమి వార్షికోత్సవము మహోత్సవ వేడుకలు స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కుర్లపల్లి రంగాచారి, సంఘం నాయకులు, కార్యకర్తలు బంగారు వీధిలోని మహిళలు, అనేకకుటుంబాలు హాజరై అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని అమ్మవారి ఆశీస్సులు అందుకుని మహిళలకు, ప్రజలకు పూజారితీర్థ ప్రసాదాలు అందజేశారు. బంగారు యల్లమ్మ నవమి వార్షికోత్సవం మహోత్సవం సందర్భంగా స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకుడు బాలాజీ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి దాదాపుగా 400 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్, రాప్తాడు నియోజకవర్గ బెస్త సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ టిడిపి సీనియర్ నాయకుడు తుపాకుల శంకరయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కిశోర వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాలు



వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, మే 09 ప్రభాతవార్త**

అనంతపురము రూరల్ ప్రాజెక్టు పరిధిలో ని ఏటీపీ రూరల్ 5 సెక్టార్ ముత్యాలమ్మకాలనీ అంగనవాడి కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమంలో భారంగా రక్తహీనత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఎం సి డాక్టర్ బిన్ శ్రీదేవి, సూపర్వైజర్ జ్యోతి,ఏ ఎన్ ఎం ఉమాదేవి, సి డబ్ల్యు సి కృష్ణమాచారి, అంగన్ వాడి కార్యకర్తలు రమణమ్మ, గంగాదేవి, షాను ఆశావర్కర్ పద్మావతి కిసోర బాల, బాలికలు హాజరయ్యారు. అసిమియా వల్ల వచ్చే ప్రమాణాలు, బాల్యవివాహాల వల్ల కలిగేనష్టాలు గూర్చి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కిశోరి బాల, బాలికలకు హెచ్ బి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఆకుకూరలు, పండ్లు సమతుల ఆహారమును తప్పక తీసుకోవాలని తెలియజేశామన్నారు.

## 12న డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ జిల్లా పర్యటన

**అనంతపురం న్యూటౌన్, మే 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో బి.సి.ల రిజర్వేసన్లపై అద్యయనల కొరకు ఏర్పాటు చేయబడిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్) అనంతపురము జిల్లా పర్యటనలో బాగంగా ఈ నెల 12న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00ని.ల వరకు అనంతపురము జిల్లా కల్లెక్టర్ వారి కార్యాలయములోని రెవెన్యూ భవనంలో కుల సంఘాలు, పౌర సమాజ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి వినతులు, విజ్ఞాపనలను డెడికేటెడ్ కమిషన్ స్వీకరించుచున్నారని తెలియజేయజేశారు.

**CHANGE OF NAME**

I, RUKSANA BANU (Old Name) D/o. AMEER BASHA, W/o. SHAIK KONDAKAYALA NOOR MOHAMMAD Residing at D.No 19-9-23, Satyanarayana Peta, Hindupur town & Mandal, Sri Satya Sai Dist, A.P 515201. I have changed my name from RUKSANA BANU (Old Name) to **RUKHASANA** (New Name) D/o. AMEER BASHA, W/o. SHAIK KONDAKAYALA NOOR MOHAMMAD hence forth my Name will be called as **RUKHASANA,** D/o AMEER BASHA, W/o. SHAIK KONDAKAYALA NOOR MOHAMMAD for all Purposes.Vide Affidavit Date 08.05.2026

**CHANGE OF NAME**

I, ALISHARE SALMAGA(old name), D/o ALISHARE SHAMEER, Door No. 11-94-A, Aravinda Nagar, Collectors Bungalow, Anantapur Town Anantapur District 515001 Andhra Pradesh. I changed my name to **MULLA SALMA** (New Name), Henceforth I will be know as **MULLA SALMA**

**CHANGE OF NAME**

I, MULLAH ARIF (old name), S/o MULLAH ABDUL RAWOOF D.No. 12-1-35, 6th Cross, Sai Nagar, Anantapur Town, Anantapur District 515001, Andhra Pradesh. I changed my name to **MULLA ARIF** (New Name) Henceforth I will be know as **MULLA ARIF.**

# అమరావతి జపం మాని రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలి..!

- ధర పడిపోయి మొక్కజొన్న రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి కనబడవా?
- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందో సీఎం చంద్రబాబు చెప్పాలి
- విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి
- అకాల వర్షాలకు ఉద్యాన పంటలకు జరిగిన నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్


విలేఖరులతో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్యం అమరావతి జపం మానుకొని రైతులు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనగోలు చేస్తామని ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీ ఏమైందో సమాధానం చెప్పాలన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న క్వింటాల్ ధర పంట పెట్టడానికి ముందు 2,600 రూపాయలు ఉండగా పంట చేతికందిన తరువాత 1,600 నుంచి 1,800 రూపాయలకు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనగోలు కేంద్రాలు పెట్టి రైతుల నుండి పంట కొనాలి ్సందిపోయి బాధ్యతల నుండి తప్పుకుంటూ మొక్కజొన్న కొనగోలు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి లేఖ రాయడం దారుణమన్నారు. పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు నడుస్తున్నా అక్కడ అధికార పార్టీకు చెందిన వారి సరుకును మాత్రమే కొని ఇతర రైతులను నిర్లక్ష్యం చేయడం, ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోందని విమర్శించారు. రైతులందరి పంటను కొనగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో కురిసిన అకాల వర్షాలకు ఉద్యాన పంటలకు భారీగా నష్టం సంభవించిందని ముఖ్యంగా అరటి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేయించి వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. బోర్లు ఎండిపోవడంతో చీని రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాగోలా అధికారంలోకి రావాలని ఎన్నికల సమయంలో హామీలు గుప్పించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా రైతాంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురై వ్యవసాయం భారంగా మారి అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఒకవైపు వలసలు, మరో వైపు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అయినా కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయి ప్రజల చేతుల్లో డబ్బు ఉండి రొటేషన్ జరిగేదని నేడు సంక్షే పథకాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని వై.మధుసూదన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఇమాములు, శ్రీరాములు, యోగానందరెడ్డి, రంగప్ప, రవి, జయక్రిష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే తల్లికి నిజమైన బహుమతి

- కిమ్స్ సవీర కన్సల్టెంట్ అబ్ స్టెట్రిక్స్ గైనాకాలజిస్ట్ డాక్టర్ సురేఖ కాంచనగరి


కిమ్స్ సవీర కన్సల్టెంట్ అబ్ స్టెట్రిక్స్ గైనాకాలజిస్ట్ డాక్టర్ సురేఖ కాంచనగరి

అనంతపురం, మే 9 ప్రభాతవార్త బ్యూరో

ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం జరుపుకునే ప్రపంచ మదర్స్ డే, తల్లుల పట్ల ప్రేమ, గౌరవాన్ని వ్యక్తపరచుకునే ప్రత్యేక సందర్భం. కానీ ఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకోవడానికే పరిమితం కాకుండా, తల్లుల ఆరోగ్యం, సంక్షేమం గురించి ఆలోచించే రోజుకూడా కావాలి. మాతృత్వంఅనేది అమూల్యమైన బాధ్యత. కుటుంబాన్ని చూసుకోవడం, పిల్లలను పెంచడం, ఇంటి బాధ్యతలు నిర్వర్తించడం వంటి పనుల్లో నిమగ్నమై ఉండే తల్లులు, చాలాసార్లు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. తగిన విశ్రాంతి లేకపోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**తల్లి ఆరోగ్యం : కుటుంబానికి బలమైన ఆధారం :** ఆరోగ్యంగా ఉన్న తల్లి మాత్రమే కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచగలదు. అందుకే మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలి. ముఖ్యంగా గర్భధారణ సమయంలో, ప్రసవానంతర దశలో, అలాగే మెనోపాజ్ దశలో శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ సమయంలో సరైన వైద్య సలహా తీసుకోవడం ఎంతో అవసరం.

**తల్లులు పాటించాల్సిన ఆరోగ్య చిట్కాలు :** క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి, సమతుల ఆహారం తీసుకోవాలి, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్ ఆహారం, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి, తగినంత నిద్ర పోవాలి, ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలి, ఏవైనా ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యం అవసరం ఇంటి పనులు, ఉద్యోగం, పిల్లల సంరక్షణ ఈ మూడు బాధ్యతల మధ్య మహిళలు ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ ఒత్తిడి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులు తల్లులకు భావోద్వేగ సహాయం అందించడం ఎంతో ముఖ్యం.

**కుటుంబం బాధ్యత కూడా అంతే ముఖ్యమే :** తల్లి ఆరోగ్యాన్ని కాపాడడం కేవలం ఆమె బాధ్యత కాదు. కుటుంబ సభ్యులు కూడా తల్లికి విశ్రాంతి కల్పించడం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించడం అవసరం. చిన్న చిన్న సహాయాలు కూడా ఆమెకు పెద్ద మద్దతుగా మారతాయి. ఈ మదర్స్ డే సందర్భంగా తల్లులకు పూలు, బహుమతులు ఇవ్వడం కంటే, వారి ఆరోగ్యాన్ని కాపాడే అలవాట్లను ప్రోత్సహించడం గొప్ప కానుక. ఎందుకంటే.. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనందంగా ఉంటుంది."

# చౌడేశ్వరి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్


అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కందికుంట

తలుపుల, మే 09, ప్రభాతవార్త:

మండలం పరిధిలోని శింగనపల్లి గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి 41 రోజు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనివేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మేడా శంకర్, టిడిపి నాయకులు విజయ రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాజారెడ్డి, జయచంద్ర,శ్రీశైలం రమణ, మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాధయాన్ చిత్రం తొలి టికెట్ పోస్టర్ విడుదల ఎమ్మెల్యే జె.సి



టికెట్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, మే 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన కళాకారులు నటించి నిర్మించిన "రాధయాన్" చిత్రం ఆదివారం విడుదల కానుంది. దీంతో చిత్రబృందం శనివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తొలి టికెట్ పోస్టర్ విడుదల చేయించారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చిత్ర బృందాన్ని అభినందిస్తూ ఈ చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చిత్రం తాడిపత్రి పట్టణంలోని సాయితేజ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు.

# బాల బాలికల హక్కుల గురించి తెలుసుకోవాలి


మాట్లాడుతున్న ఆర్డిటి ఫ్యామిలీ కౌన్సిలర్ మురళి

కనగానపల్లి, మే 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో శనివారం కిషోరి వికాసం,బాల బాలికల కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాల బాలికల హక్కులపై ఆర్డిటి ఫ్యామిలీ కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు, క్రమశిక్షణ. .మంచి అలవాట్లు,విద్యార్థుల భవిష్యత్,బాలబాలికల విద్య... గురించి గ్రూప్ చర్చలు,స్వీయ అవగాహన ద్వారా బాల బాలికలకు ఆయన అవగాహన కల్పించడం జరిగింది ...ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి ఏరియా ఆర్డిటి ఎటిఎల్ పద్మావతి, ఆర్ డీ టి సిబ్బంది బాలబాలికలు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

- పెన్నహోబిళం నుండి ఆమిద్యాల చేరిన ఉత్సవమూర్తులు



ప్రత్యేక పూజలందుకున్న లక్ష్మినరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నరసింహస్వామి ఉత్సవమూర్తులను ఆమిద్యాలకు తరలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 9 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో గతనెల 28వ తేదీ వైశాఖ శుద్ధ ద్వాదశి నుండి ప్రారంభమైన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు సప్తమి శనివారంతో వైభవంగా ముగిసాయి. 12 రోజులపాటు కొనసాగిన ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన అనంతరం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పెన్నహోబిళం నుండి ఊరేగింపుగా ఆమిద్యాల గ్రామంలోని పెన్నోబళేసుని ఆలయానికి చేర్చి అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రధాన ఆలయంలో లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవార్లకు విశిష్ట పూజలు నిర్వహించారు. ఉత్సవాల చివరిరోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ సాకే రమేష్‌బాబు, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విద్యా శిక్షణలో మెరిసిన జాబిలి


శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు


ప్రశంసపత్రం అందుకుంటున్న జాబిలి చాంద్ భాషా

పెనుకొండ మే 9 ప్రభాతవార్త

అంతర్జాతీయ విద్యార్థి శిక్షణలో భాగంగా సింగపూర్‌లోని ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎన్ఐఈ) నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరుపున నిర్వహించిన అంతర్జాతీయ విద్యా అధ్యయన యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఉపాధ్యాయుడు,కవి , సామాజిక సేవాకార్యకర్త జాబిలి చాంద్ బాషా "అంతర్జాతీయ విద్యా విధానం , ఆధునిక బోధనా పద్ధతులు" అన్న అంశంపై తన శిక్షణను 04,05, 2026 నుండి 08,05, 2026 వరకు 5 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు ,జాబిలి చాంద్ బాషా ఎన్ ఐ ఈ ప్రతినిధులు మరియు ఆంధ్రప్రదేశ్ ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అభినందన ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు జాబిల్లి చాంద్ బాషా వార్త పత్రిక ప్రతినిధికి శనివారం సెల్ ఫోన్ ద్వారా తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంపిక చేసిన 37 మంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికపై సింగ పూర్ విద్యా విధానాలను అధ్యయనం చేస్తూ,మన రాష్ట్ర విద్యావ్యవస్థ బలోపేతానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ఎస్.సి.ఇ.ఆర్.టి.డైరెక్టర్ కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ రాష్ట్ర విద్యాభివృద్ధిలో తనవంతు సేవ చేస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన చాంద్ బాషా ఈ గౌరవాన్ని అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు,విద్యావేత్తలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబు సారథ్యంలో కొత్త శోభ సంతరించుకున్న శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ కురుబ సామాజిక వర్గం




కొత్త శోభతో పూర్తి అయిన శ్రీ భక్త కనకదాసు కళ్యాణ మండపం, ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మే 9, ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో సరికొత్త శోభతో నిర్మాణం పూర్తిచేసుకుని కురుబ సామాజిక వర్గానికి అందుబాటులోకి రావడం హర్షణీయమని నియోజకవర్గ కురుబ సంఘ నాయకులు తెలిపారు.ఎమ్మెల్యే సురేంద్రబాబు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి సహకారంతో ఎంపీ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయించి నిర్మాణ పనులు పూర్తిచేయించి నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కురుబ సామాజిక వర్గం కోసం రూ.20 లక్షలతో శ్రీ భక్త కనకదాస కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యా యని తెలిపారు. అప్పట్లో సుమారు 70 శాతం పనులు పూర్తయ్యా యని, అనంతరం ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో కురుబ సామాజిక వర్గానికే చెందిన నాయకత్వం ఉన్నప్పటికీ, నిలిచిపోయిన కళ్యాణమండప నిర్మాణానికి నిధులు రాలేదని, దీంతో భవనం దాదాపు నిరుపయోగంగా మారిపోయిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా సురేంద్రబాబు బాధ్యతలు చేపట్టి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న సమయంలో ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఎంపీ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయించి నిర్మాణాన్ని పూర్తిచేయించారని వివరించారు. శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం పూర్తి కావడంతో నియోజకవర్గ కురుబల ఆశయం నెరవేరిందని, ఇందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు కురుబ సామాజిక వర్గ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని నాగరాజు పేర్కొన్నారు.

# డ్రైవర్ల ఉద్యోగ భద్రత, అధికారుల వేధింపులపై ఆందోళనలకు సన్నద్ధం

-ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్యక్షులు పి.ఎస్.ఖాన్


జిల్లా ఏపి పిటిడి యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ అధ్యక్షులు పి.ఎస్.ఖాన్, వేదికపై జిల్లా నాయకులు

అనంతపురం మే 9 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ రవాణా సంస్థ(ఆర్టీసి)లో డ్రైవర్ల ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు మానుకోవాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఏపి పిటిడి ఎంప్లాయీస్ యూనియన్ హెచ్చరించింది. శనివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.విజయ్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జోనల్, జిల్లాలోని ఏడు డిపోల అధ్యక్ష్య, కార్యదర్శులు(గ్యారేజ్, ట్రాఫిక్) పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడప జోనల్ అధ్యక్షులు పి.ఎస్.ఖాన్ మాట్లాడుతూ ఈ నెల 5న రవాణా అధికారి శ్రీలక్ష్మికి డ్రైవర్లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశామని అయితే ఎలాంటి స్పందన లేకపోవడంతో పాటు వేధింపులు అధికమైయ్యాయన్నారు. కొందరు డిపోమేనేజర్ల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా ఎం.ఎఫ్‌లు, ఎస్‌టియూలు నియంతగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ-శక్తి పథకం అమలులో భాగంగా డ్రైవర్లపై దాడులు చోటుచేసుకుంటున్నాయని, దాడికి పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఫలితం లేదన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రమాదాలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని, అయితే ఆర్టీసిలో ప్రమాదం జరిగినపుడు కేసు యొక్క గ్రావిటీని పరిశీలించి కొన్ని స్టేజీలు పెట్టినపుడు ఆ స్టేజీలలో ప్రమాదంలో ఇన్‌వాల్వ్ అయిన డ్రైవర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుండడం అనవాయితీ అన్నారు. అయితే ఇన్‌చార్జ్ జిల్లా అధికారిగా శ్రీలక్ష్మి బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీశక్తి పథకం అమలులో ఎంతో ఒత్తిడికి గురౌతున్న డ్రైవర్లపై కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తూ మానసిక ఇబ్బందులకు గురిచేయడం చాలా బాధాకరంగా వుందన్నారు. తక్షణం ఉద్యోగ రక్షణతో పాటు అధికారులు వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఆర్.విజయ్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5న వినతి పత్రం అందిచంగా ఇప్పటివరకు జిల్లా అధికారి నుంచి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా అనంతపురం డిపో డ్రైవర్ వి.జయరామ్, ఉరవకొండ డిపో డ్రైవర్ ఎం.మల్లికార్జున, తాడిపత్రి డిపో డ్రైవర్ జి.బి.ప్రకాష్‌లకు న్యాయం చేయాలని, అనంతపురం డిపోం ఎం.ఎఫ్ నిరంకుశ ధోరణి విడనాడాలని, గుంతకల్ డిపో ఎస్‌టిఐ యూనియన్ పక్షపాత వైఖరి మానుకోవాలని, కళ్యాణదుర్గం డిపో డ్యూటి చార్ట్ వేయాలని, అనంతపురం డిపోలో ఏడిసిలను షఫ్‌లింగ్ చేయాలని, రాయదుర్గం డిఎం కె.ఎం.పి.ఎల్ పేరుతో ఉద్యోగులను వేధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారి సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యహరించడం పట్ల భవిష్యత్ ఆందోళనకు సన్నద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లాలోని మెజారిటీ కల్గిన యూనియన్‌గా నిర్దిష్టమైన ప్రణాళికతో మును ్మందు ఆందోళనలు ఉధృతం చేయడానికి సిద్ధంగా వుంటామని ఆయన హెచ్చరించారు. ఎంప్లాయీస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఆర్.ఆంజనేయులు, జోనల్‌నాయకులు ఎ.ఎల్.కుమార్, జిల్లా కార్యదర్శి కె.కొండయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి కె.కల్లప్ప, జిల్లా నాయకులు జె.రఘువీర్‌కుమార్, ఎం.గోవిందప్ప, సి.గోపాల్, కె.ఆదినారాయణరెడ్డి, డి.ఆదిశేషయ్య, కె.ఎం.డి.రఫీ, టి.కె.మూర్తి, ఎస్.మస్తాన్‌లతో పాటు ఏడు డిపోల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో టీటీడీ కళ్యాణ మండపానికి స్థల పరిశీలన

-రూ.5 కోట్లతో త్వరలో నిర్మాణానికి భూమి పూజ

-ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ వీరయ్య, ఏపీ టీడీసీ డైరెక్టర్ జయప్ప


కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

లేపాక్షి, మే 9 ప్రభాతవార్త

చారిత్రక పుణ్యక్షేత్రమైన లేపాక్షిలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి శనివారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య, ఏపీ టీడీసీ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్‌లు స్థల పరిశీలన చేశారు. లేపాక్షిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన జటాయు థీమ్ పార్క్ సమీపంలో కళ్యాణమండపం నిర్మాణానికి అధికారులు మొగ్గు చూపుతున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పిఏ వీరయ్య, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కె.జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్‌తో పాటు టీటీడీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి ప్రతిపాదిత స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. జటాయు పక్షి విగ్రహం వద్ద ఉన్న ఖాళీ స్థలం భక్తులకు, పర్యాటకులకు అందుబాటులో ఉంటుందని, రవాణా పరంగా కూడా సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేపాక్షికి వస్తున్న పర్యాటకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఇక్కడ టీటీడీ కళ్యాణమండపం నిర్మించడం వల్ల సామాన్య ప్రజలకు శుభకార్యాల నిర్వహణలో ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. టీటీడీ ఇంజనీర్లు స్థలం యొక్క విస్తీర్ణం, సాంకేతిక అంశాలపై నివేదిక సిద్ధం చేసి టీటీడీ ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత సూర్యప్రకాష్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.